నూతన భవనాలకు నిధులు

- జాజిరెడ్డిగూడెం మండలానికి రూ.1.04కోట్లు మంజూరు
- జీపీలు, అంగన్‌వాడీలు, పల్లెదవాఖానకు ఏర్పాటుకానున్న సొంత భవనాలు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

అర్వపల్లి : పరిపాలన సౌలభ్యం కోసం గత ప్రభుత్వం కొత్త గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసింది. దీంతో ఆ గ్రామ పంచాయతీలకు పక్కా భవనాలు లేకపోవడంతో అరకొర వసతుల నడుమ అద్దె భవనాల్లో పాలన సాగించారు. అదే విధంగా మండలంలోని పలు భవనాలు శిథిలావస్థలో, అద్దె భవనాల్లో నిర్వహిస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వం జాజిరెడ్డిగూడెం మండలంలోని వివిధ గ్రామాలలో గ్రామపంచాయతీలకు సొంత భవనాల నిర్మాణం, అలాగే పల్లె దవా ఖానాలు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. గ్రామపంచాయతీలకు ఉపాధిహామీ పథకం, అంగన్‌వాడీ కేంద్రాలకు ఉపాధిహామీ, స్త్రీశిశు సంక్షేమశాఖ, 15వ ఆర్థిక సంఘం నిధులు, పల్లె దవాఖానాలకు 15వ ఆర్థిక సంఘం నుంచి నిధులు మంజూరు చేసింది.

ఒక్కో భవనానికి ఇలా..

జాజిరెడ్డిగూడెం, కుంచమర్తి గ్రామాలలో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి ఒక్కో దానికి రూ.20లక్షల చొప్పున, అడివెంల, బొల్లంపల్లి గ్రామాలలో అంగన్‌వాడీ కేంద్రాలకు ఒక్కో భవనానికి రూ.12లక్షల చొప్పున, కొమ్మాల, జాజిరెడ్డిగూడెంలో పల్లె దవాఖానాల నిర్మాణానికి ఒక్కో భవనానికి రూ.20లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి. అదే విధంగా ఆ భవనాల నిర్మాణానికి సైతం స్థలాల సేకరణ కూడా పూర్తి చేశారు. ప్రస్తుతం ఆయా కార్యాలయాలు కొన్ని శిథిలమైన గదుల్లో, మరికొన్ని అద్దె భవనాలలో నిర్వహిస్తున్నారు. దీంతో కనీస వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆయా కార్యాలయాలకు సొంత భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. దీంతో మండల ప్రజల కష్టాలు తీరనున్నాయి.


శిథిలమైన జాజిరెడ్డిగూడెం జీపీ భవనం


బొల్లంపల్లిలో శిథిలమైన అంగన్‌వాడీ భవనం

నూతన భవనాలకు నిధులు మంజూరు



జాజిరెడ్డిగూడెం మండలంలో రెండు గ్రామపంచాయతీలు, రెండు పల్లె దవాఖానాలు, రెండు అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణానికి రూ.1.04కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఇప్పటికే ఆ భవనాల నిర్మాణానికి సంబంధించి స్థలాల సేకరణ కూడా చేపట్టాం. పైఅధికారుల నుంచి అనుమతి రాగానే భవనాల నిర్మాణ పనులు మొదలుకానున్నాయి.

- టి.గోపి, ఎంపీడీఓ

స్వచ్ఛత పాటించండి.. రోగాలను తరిమేయండి

- మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి


మాట్లాడుతున్న కమిషనర్ హన్మంత రెడ్డి

సూర్యాపేట : ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను పాటించి రోగాలను తరిమేయాలని మున్సిపల్ కమిషనర్ సీహెచ్ హన్మంత రెడ్డి అన్నారు. శుక్రవారం 100 రోజుల కార్యాచరణలో భాగంగా పట్టణంలోని 30వ వార్డులో స్వచ్ఛతపై ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులను నివారించడానికి ప్రతి పౌరుడు, విద్యార్థి స్వచ్ఛతను అలవర్చుకోవాలని చెప్పారు. వాతావరణ పరిరక్షణ, ఆరోగ్య భద్రతకు ప్రజల భాగస్వామ్యం అవసరం అన్నారు. ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని, వ్యాధుల వ్యాప్తిని అడ్డుకోవడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఆయన వివరించారు. ఇళ్లలోని తడి, పొడి, హానికరమైన చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అప్పగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, డీఈ.సత్యారావు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, టీఎంసీ శ్వేత, స్కూల్ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు రేణుక, రెహనా, జ్యోతి, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

తాళ్లగడ్డ (సూర్యాపేట) : బాలెంల గ్రామంలోని అరవిందాక్ష ఇంజనీరింగ్ కళాశాల భవనంలో నిర్వహిస్తున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో 2025-2026 విద్యాసంవత్సరానికి గానూ ఈ నెల 5,7 తేదీలలో స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నీల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ-12, బీకాం కంప్యూటర్స్-11, బీకాం జనరల్-2, ఎంపీసీ-26, ఎస్‌డీఎస్-22, బీజెడ్‌సీ-9, ఎంజెడ్‌సీ-22 సీట్లు భర్తీ చేసేందుకు స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళాశాల ప్రాంగణంలో 5,7 తేదీలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కౌన్సెలింగ్ ఉంటుందని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎస్సీ విద్యార్థినులకు ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు. కౌన్సెలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులు తమ వెంట టీసీ, బోనఫైడ్, ఆధార్, క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికెట్లతో పాటుగా ఐదు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, దోస్త్ అప్లికేషన్ ఐడీ నంబర్ తీసుకురావాలని సూచించారు.

క్లుప్తంగా

నైపుణ్యాలను పెంచుకోవాలి


మాట్లాడుతున్న కేవీ ప్రసాద్

సూర్యాపేట : పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు విద్యా నైపుణ్యాలను పెంచుకోవాలని మొదటి లయన్స్ క్లబ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కేవీ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం సూర్యాపేటలోని జెడ్పీ బాలుర పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. లయన్స్ క్లబ్ సూర్యాపేట అధ్యక్షుడు మిరియాల సుధాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యువవికాస్ కోఆర్డినేటర్ యరమాద శ్రీనివాసరావు, డిస్ట్రిక్ట్ గ్లోబల్ మెంబర్షిప్ కోఆర్డినేటర్ గుడిపూడి వెంకటేశ్వరరావు, కొండ లక్ష్మారెడ్డి, కొండ సంతోష్, గుండా లక్ష్మయ్య, పాశం అనంతరావు పాల్గొన్నారు.

బకాయిలు విడుదల చేయాలి

సూర్యాపేట అర్బన్ : పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి అన్నారు. రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో 72 గంటల బంద్ పిలుపులో భాగంగా శుక్రవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలోని 60 ఫీట్ల రోడ్డు నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లారు. అనంతరం ధర్నా నిర్వహించి ఏఓ సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు మందడి శ్రీధర్, సంతోష్, వినయ్, పవన్, నవీన్, మహేష్ ప్రవీణ్, రవి, రాజు, శివ పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ


విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎన్ఆర్ఐ అభినయ్‌కుమార్

అర్వపల్లి : గ్రామాల అభివృద్ధికి ఎన్ఆర్ఐలు పాటుపడాలని ఎన్ఆర్ఐ జీడి అభినయ్‌కుమార్ అన్నారు. తిమ్మాపురం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ జీడి అభినయ్‌కుమార్ శుక్రవారం గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో సుమారు రూ.10వేల విలువచేసే నోట్ పుస్తకాలు, స్టడీ మెటీరియల్‌ను పిల్లలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ మాజీ సర్పంచ్, తమ తాత జీడి అంజయ్య ఆశయ సాధన కోసం తాను ఎన్ఆర్ఐగా గ్రామానికి సేవలు అందించడానికి ముందుకొచ్చినట్లు చెప్పారు. గ్రామ పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలలో కూడా చిన్నారులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కుంభం ప్రభాకర్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రజాపాలన

భానుపురి : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తోందని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు తరలివెళ్లే వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెలుగు వెంకన్న, ఎడ్ల వీరమల్లు యాదవ్, జ్యోతి కరుణాకార్, భైరబోయిన శ్రీనివాస్, వల్దాస్ దేవేందర్, పిల్లల రమేష్ నాయుడు, నరెడ్ల సోమయ్య, కుంభం వెంకన్న, బెల్లంకొండ శ్రీరాములు, ఉపేందర్, కృష్ణమ్మ నాయుడు పాల్గొన్నారు.

వ్యవసాయ పనులు చేస్తూ గుండెపోటుతో రైతు మృతి

అర్వపల్లి: వ్యవసాయ బావి వద్ద పనులు చేసుకుంటుండగా గుండెపోటుతో రైతు మృతిచెందాడు. ఈ ఘటన అర్వపల్లి గ్రామ పంచాయతీ ఆవాసం భాగ్యనగర్‌లో శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన ప్రకారం.. భాగ్యనగర్‌కు చెందిన రైతు సంద సోమయ్య(52) శుక్రవారం తన పొలం వద్ద వ్యవసాయ పనులు చేసుకుంటుండగా గుండెపోటుకు గురయ్యాడు. చుట్టుపక్కల రైతులు గమనించి అతడిని వెంటనే సూర్యాపేటకు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతుడికి భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు.

అపర చాణక్యుడు కొణిజేటి రోశయ్య


సూర్యాపేట : రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న గట్టు శ్రీనివాస్


తుంగతుర్తిలో రోశయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

సూర్యాపేట : మాజీ సీఎం కొణిజేటి రోశయ్య రాజకీయాలలో అపర చాణక్యుడని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు గట్టు శ్రీనివాస్ గుప్త అన్నారు. శుక్రవారం రోశయ్య జయంతి సందర్భంగా పట్టణంలోని టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, జ్యోతి కరుణాకర్, పిల్లల రమేష్ నాయుడు, వీరమల్లు, భైరబోయిన శ్రీనివాస్, వల్దాసు దేవేందర్, యాట వెంకన్న, అంగిడి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : ఆర్యవైశ్యులకు రోశయ్య చేసిన సేవలు మరువలేనివి ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శుక్రవారం మాజీ సీఎం రోశయ్య జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు ఓరిగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు బండారు దయాకర్, ఈగ లక్ష్మయ్య, గోపారం సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి ఈగ నాగన్న, కోశాధికారి మాశెట్టి వెంకన్న, భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు పాలవరపు సంతోష్, ఉపాధ్యక్షుడు తల్లాడ కేదారి, బుద్ధ వీరన్న, తల్లాడ శ్రీనివాస్, ఓరుగంటి అశోక్, ఓరుగంటి సుభాష్, విజయ్, వెంకట నరసయ్య, తల్లాడ భిక్షం పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు సరికాదు

సూర్యాపేట అర్బన్ : నిరుద్యోగుల సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తున్న యువజన సంఘం నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని ప్రగతిశీల యువజన సంఘం(పీవైఎల్) రాష్ట్ర నాయకుడు బండి రవి అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. సమావేశంలో పీవైఎల్ డివిజన్ నాయకులు అశోక్ రెడ్డి, ప్రవీణ్, రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థి సంఘ నాయకుల ముందస్తు అరెస్ట్

చివ్వెంల : ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నిరుద్యోగ జేఏసీ చేపట్టిన టీఎస్‌పీఎస్సీ ముట్టడి కార్యక్రమం నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టయిన వారిలో తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు, డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు బాష్పంగు సునీల్ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయ సంఘాల సభ్యత్వ నమోదు


సూర్యాపేట : బాలెంల జెడ్పీహెచ్‌ఎస్‌లో సభ్యత్వం అందజేస్తున్న డీటీఎఫ్ నాయకులు


ఆత్మకూర్(ఎస్) : మండల కేంద్రంలో సభ్యత్వం అందిస్తున్న టీపీయూఎస్ నాయకులు

సూర్యాపేట : ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అలసత్వం వహిస్తోందని డీటీఎఫ్ సూర్యాపేట జిల్లా శాఖ కార్యదర్శి చిత్తలూరి యాదగిరి డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో డీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో డీటీఎఫ్ ముందుంటుందని అన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి బొల్లెద్దు వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు గొడితాల వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి సీహెచ్.వెంకటయ్య, మన్నూరు నాగన్న, మండవ సైదులు, ఆంగోతు రామ్‌సింగ్, పాల్వాయి భిక్షం, మోడెం దేవేందర్, దుర్గం ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీపీయూఎస్ సభ్యత్వ నమోదు

ఆత్మకూర్(ఎస్) : రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు అన్ని కార్పొరేట్ హాస్పిటల్స్‌లో ఉచితంగా వైద్యం అందించేలా హెల్త్ కార్డులు అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెల్లంకొండ రామ్మూర్తి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని పలు ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించి ఉపాధ్యాయుల చేత సభ్యత్వాలు నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రాంతం ఉపాధ్యాయ సంఘం ముందుండి పోరాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నేరెళ్ల దేవరాజు, మంచాల రవికుమార్, మండల అధ్యక్షుడు జూలకంటి వెంకట్ రెడ్డి, మండల కార్యదర్శి సురభి శ్రీధర్, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన నిందితుడికి జైలు శిక్ష

తుంగతుర్తి: మహిళ మెడలో బంగారు గొలుసు అపహరించిన నిందితుడికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ శుక్రవారం తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎండీ గౌస్‌పాషా తీర్పు వెలువరించారు. బాపనిబాయితండాకు చెందిన లకావత్ తార 2021 ఏప్రిల్ 23న వ్యవసాయ పనులు చేసుకొని ఇంటికి వస్తుండగా.. గానుగబండకు చెందిన పోలెపాక రమేష్ ద్విచక్ర వాహనంపై వచ్చి ఆమె మెడలోని బంగారు గొలుసును అపరించుకొని వెళ్లాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అప్పటి తుంగతుర్తి ఎస్ఐ డానియల్ కుమార్ కేసు నమోదు చేశారు. ఆ తర్వాత వచ్చిన ఎస్ఐ ఏడుకొండలు, క్రాంతికుమార్ కేసు దర్యాప్తు జరిపి నిందితుడి నుంచి బంగారు గొలుసును స్వాధీనం చేసుకొని కోర్టు ద్వారా బాధితురాలికి అప్పగించారు. ఈ కేసు విచారణలో భాగంగా శుక్రవారం సాక్ష్యాధారాలను పరిశీలించిన తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి నిందితుడికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. విచారణకు సహకరించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మణ్, కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్‌ను పోలీస్ అధికారులు అభినందించారు.

దొడ్డి కొమురయ్య జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయం


సూర్యాపేట : చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యాదవ ఉద్యోగుల సంఘం నాయకులు


సూర్యాపేట అర్బన్ : కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు


సూర్యాపేట అర్బన్ : కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జీఎంపీఎస్ నాయకులు


సూర్యాపేట అర్బన్ : కొమరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు


తిరుమలగిరిలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


జాజిరెడ్డిగూడెంలో కొమురయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్, నాయకులు


తుంగతుర్తిలో కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

సూర్యాపేట : తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మట్టపల్లి రాముయాదవ్ అన్నారు. శుక్రవారం దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద యాదవ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో యాదవ్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, కోశాధికారి వీరబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, గౌరవ అధ్యక్షుడు మర్యాద సైదులు యాదవ్ పాల్గొన్నారు.

సూర్యాపేట అర్బన్ : తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, ఇఫ్టూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరు సింహాద్రి, జిల్లా కోశాధికారి బండి రవి పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య జీవితం స్ఫూర్తిదాయకం

కొమురయ్య స్ఫూర్తితో ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి ఉప్పుల రమేష్ అన్నారు. శుక్రవారం జీఎంపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మర్యాద సైదులు యాదవ్, బొమ్మిడి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కొమురయ్య స్ఫూర్తితో పోరాటాలు చేయాలి

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో పోరాటాలు ఉధృతం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం కొమరయ్య వర్ధంతి సందర్భంగా సీపీఎం జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, కోట గోపి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : దొడ్డి కొమురయ్య వర్ధంతిని సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కె.యాదగిరిరావు, మండల కార్యదర్శి ఉప్పలయ్య, కడెం లింగయ్య, కడారు లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : దొడ్డి కొమురయ్య వర్ధంతిని శుక్రవారం జాజిరెడ్డిగూడెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురయ్య విగ్రహానికి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో తహసీల్దార్ శ్రీకాంత్, మాజీ జెడ్పీటీసీ అవిలయ్య, పులిచర్ల శ్రీరాములు, లక్ష్మమ్మ, పోలెబోయిన కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా తుంగతుర్తిలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు గడ్డం ఎల్లయ్య, ఉప్పుల సోమయ్య, ఓరుగంటి అంతయ్య, రామచంద్రు, మల్లయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మొదటగా అమరత్వం చెందిన దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో పోరాడాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యుడు పెద్దింటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం దొడ్డి కొమురయ్య వర్ధంతిని మండల కేంద్రంలోని గుణగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కారక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఐఎఫ్‌టీయూ నాయకులు దేసోజు మధు, సుంకిరెడ్డి శ్రీనివాసరెడ్డి, భూపాల్‌రెడ్డి, గడ్డం శ్రీను, సోమయ్య, కార్తీక్ పాల్గొన్నారు.

చివ్వెంల : కుడకుడ గ్రామంలోని లెనిన్‌నగర్ కాలనీలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని సీపీఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక, గొడ్డలి నర్సయ్య, మారం చంద్రకళ, సూరం రేణుక, మోహన్ పాల్గొన్నారు.

మద్దిరాల : తెలంగాణ ఉద్యమ మొదటి అమరుడు దొడ్డి కొమురయ్య అని గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుండాల లింగయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ మండల ఉపాధ్యక్షుడు భూతం వీరన్న, యాదవ సంఘం నాయకులు వల్లపు రమేష్, నూకల రేణుకుమార్, వల్లపు మహేష్, భూతం రాజు, తదితరులు పాల్గొన్నారు.


నూతనకల్ : చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఐఎఫ్‌టీయూ, న్యూడెమోక్రసీ నాయకులు


చివ్వెంల : దొడ్డి కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ(ఎంఎల్) నాయకులు


మద్దిరాలలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

ఘనంగా శ్వేత వారాహి దేవి పూజలు


సంతోషిమాత ఆలయంలో పూజలో పాల్గొన్న భక్తులు


కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

తాళ్లగడ్డ (సూర్యాపేట) : పట్టణంలోని శ్రీ సంతోషిమాత ఆలయంలో శ్రీ వారాహి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో శ్వేత వారాహి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమార్చన చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు నూక వెంకటేశం గుప్తా, ప్రధాన కార్యదర్శి బ్రహ్మండ్లపల్లి మురళీధర్, భక్తులు పాల్గొన్నారు. శ్రీ వారాహి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు(శనివారం) మహా వారాహి పూజలు నిర్వహించనున్నట్లు అర్చకుడు వంశీకృష్ణ శర్మ తెలిపారు.

వారాహి అమ్మవారికి లక్ష కుంకుమార్చన

పట్టణంలోని విద్యానగర్‌లోని శ్రీ రామలింగేశ్వర సహిత అయ్యప్ప త్రిశక్తి హనుమాన్ ఆలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం వారాహి అమ్మవారికి లక్ష కుంకుమార్చన పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు రెంటాల సతీష్ శర్మ, ఆలయ ధర్మకర్తలు అనంతుల దుర్గాప్రసాద్, శ్రీనివాసు, సూర్యనారాయణ, గణేష్, అనంతుల హంసవేణి, భక్త బృందం పాల్గొన్నారు.

సీఐ నాగేశ్వర్‌రావుకు సన్మానం

నాగారం : నాగారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన నాగేశ్వర్‌రావును సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. సమాచార హక్కు వికాస సమితి జిల్లా అధ్యక్షుడు గుంటకండ్ల ముకుందారెడ్డి ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

కార్మిక చట్టాలను బలిచేస్తున్న మోదీ..

పెన్‌పహాడ్ : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పెట్టుబడిదారుల కోసం కార్మిక చట్టాలను బలి చేస్తోందని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ, మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం భక్తాళాపురం, ధర్మాపురం, మహ్మదాపురం గ్రామాల్లో జరి గిన సదస్సులకు వారు హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.

ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

చివ్వెంల : జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆ సంఘం జిల్లా ఇన్‌చార్జ్ బచ్చలకూరి రాంచరణ్, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు చింత వినయ్ బాబు పిలుపునిచ్చారు.

సంక్షిప్త సమాచారం

శుక్రవారం దురాజ్‌పల్లి గ్రామంలో సంఘం దిమ్మె నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు ఎర్ర వీరస్వామి మాదిగ, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి పల్లెర్ల సుధాకర్, చెరుకుపల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై అవగాహన

పెన్‌పహాడ్ : ఓటరు నమోదు కార్యక్రమాన్ని బీఎల్ఓలు విజయవంతంగా నిర్వహించాలని పెన్‌పహాడ్, సూర్యాపేట తహసీల్దార్‌లు లాలు, క్రిష్ణయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదిక కార్యాలయంలో బీఎల్‌ఓలకు ఓటరు నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించారు.

పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ ఎన్నిక

నాగారం : పసునూర్ గ్రామంలో మదర్ డెయిరీ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం నూతన చైర్మన్‌గా గ్రామానికి చెందిన మామిడి సోమయ్య శుక్రవారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మదర్ డెయిరీ సూపర్‌వైజర్ మద్దికుంట్ల ఎల్లయ్య ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు.

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఆత్మకూర్(ఎస్) : నిరుద్యోగుల సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తున్న యువజన సంఘం నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సరైనది కాదని ప్రగతిశీల యువజన సంఘం(పీవైఎల్) జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో పీవైఎల్ నాయకులు మదిస్, నవీన్ పాల్గొన్నారు.

అఖిల భారత సమ్మె పోస్టర్ల ఆవిష్కరణ

నాగారం : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దేవరకొండ యాదగిరి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించారు.

మండల పరిషత్ కార్యాలయం సందర్శన

పెన్‌పహాడ్ : దోసపహాడ్‌లోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు మండల పరిషత్ కార్యాలయాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ కష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మామిడి వెంకటయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.